# వసంతసుందరి

*Durga Prasad Varanasi*

This page uses Unicode. If your computer does not display Telugu script, please read and enjoy the pdf version. If you would like to set your computer up to display Telugu Unicode, please see help here

ప్రకృతీమాతయే ప్రదర్శించెనో
శ్రీకృష్ణ పరమాత్మ అవతరించేనో
ఈనాడు ఈరీతి ఇటువంటిభాగ్యమ్ము
మనకేలకల్గెనో నేనెరుగలేనయ్య

వసంతసుందరి వచ్చినదీఘడియ
తెచ్చిందీవేళ తీయనిదదియెల్ల
తనువులే పులకింప,  మనసులే విభవింప
ఉగాది నేడోయి,  జగాలకే సుఖమోయి

చక్కని తల్లి సౌందర్యవతి
ప్రకృతిమాత ఈదినమోయీ
అమ్మ కౌగిటను ఊగిలలూగుచు
సుఖమునుబొందే సమయమునేడను
అమాయక హృదయుడ నేననవోయీ

ఇది వసంతం,  ఇది ప్రశాంతం
ఇదియే మనదగు సౌభాగ్యం
భాగ్యంబిదిరా,  భవ్యంబిదిరా
ఇది ఉగాదిరా,  ఇది మనదేరా

Post your comments on this article